**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 06 జూలై, 2023.**

## జర్నలిస్టు ఉద్యమంలో
## అంబటి ఆంజనేయులు సేవలు స్ఫూర్తిదాయకం
## కుటుంబ సభ్యులకు సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పరామర్శ

జర్నలిస్టు ఉద్యమంలో అంబటి ఆంజనేయులు సేవలు స్ఫూర్తిదాయకమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన సీనియర్ జర్నలిస్టు, ఐజెయు నాయకులు అంబటి ఆంజనేయులు కుటుంబాన్ని గురువారం ఉదయం విజయవాడ బావాజీపేటలోని వారి నివాసంలో పరామర్శించారు.

తొలుత ఆంజనేయులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు సంజయ్, సంతోష్, ఆంజనేయులు సోదరులు అంబటి సుబ్బారావు తదితరులను కలిసి ఆంజనేయులు మరణం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. తన పాదయాత్రకు ముందు జరిగిన మీట్‌ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారని, ఇంతలో హఠాన్మరణం చెందుతారని అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణ సమయంలో పోలవరం పాదయాత్రలో ఉన్న నేపథ్యంలో రాలేకపోయినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టు ఉద్యమంలో అంబటి ఆంజనేయులు నిర్వహించిన పాత్ర మరువలేనిదని, వారి హక్కుల కోసం జరిగే పోరాటంలో ముందున్నారని, ఎంత పెద్ద బాధ్యతల్లో ఉన్నా అందరినీ ఆత్మీయతతో పలకరించేవారని అన్నారు. ఆయన మరణం జర్నలిస్టు ఉద్యమానికి తీరని లోటని తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచల జయరాజు, విజయవాడ అర్బన్ అధ్యక్షులు చావా రవి, సీనియర్ జర్నలిస్టు వల్లభనేని సురేష్, ఐజెయు సభ్యులు ఎస్‌కె.బాబు, ఫోటో జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు సాంబశివరావు, అంబటి సన్నిహితులు రంగారావు తదితరులు ఉన్నారు.

J. Jayaram

**(జె.జయరాం)**
ఆఫీసు కార్యదర్శి